# వాగ్దానం

రచన:
కుమారి ఎ. వెంకటరత్నం

(గత సంచిక తరువాయి)

టిక్కెట్టు ఇచ్చి అవలి ఒడ్డు వేపునడిచింది. తన చిన్నప్పుడు ఒంటెద్దుబండీలు వుండేవి. ఇప్పుడో శ్రమ పడనక్కరలేకుండా రిక్షాలు, కారులు ఎన్నిసౌకర్యాలు ఏర్పడ్డాయి. దిక్కులు చూస్తూ తను ఎక్కడకు చేరాలి అన్న ప్రశ్నతో పోటీ పడుతున్నది. బహుశా రమా వాళ్ళూ అన్నట్లు మారిపోలేదు కదా! అయినా తన పిచ్చి కాని తనకి ఆ ఊరిలోని వీదులు తెలీవా, తనుపుట్టి పెరిగిన వూరే మర్చిపోతే ఏలా! తన తెలివి తక్కువతనం. రమ మొన్నవుత్తరం రాసినప్పుడయినా రాయదా? ఇలా ప్రశ్నలతో తలవేడెక్కి పోతున్నది.

అమ్మగారూ! రిక్షాకావాలా, ఎక్కడికి వెడతారు అంటూ రిక్షావాడు తన చేతిలో పెట్టె తీసుకొని ముందుకు సాగేడు. వాని వెంటే వెళ్ళి 'నల్లవారి వీదికి' తీసుకెళ్ళమని చెప్పి యాంత్రికంగా రిక్షా ఎక్కింది.

రిక్షా తారు రోడ్డుమీంచ వేగంగా నడిచింది. పూర్వం మట్టిరోడ్లు వుండేవి. వర్షం పడితే ఎంతో కష్టంగా వుండేది. ఇప్పుడు ఎంతో చక్కగా వుంది. రోడ్డుకి అటుయిటు నీడకోశం నాటిన చెట్లు ఎంతో అందంగా వున్నాయి. అలా అనుకొంటూ వుండగా మార్కెట్టులోంచి వెళ్ళింది. అందరూ తన్ని కొత్తగా చూస్తున్నారా అన్నట్టు ఉన్నాయి వాళ్ళ చూపులు. మార్కెట్టు కూడా బాగా మారిపోయింది. ఆలోచిస్తూ ఉండగా నల్లవారి వీదిలో తను చెప్పిన ఇంటిముందర రిక్షా ఆగింది. నమ్మలేనట్లుగా మారిపోయింది ఆ యిల్లు. తను అనుకొన్నట్లుగా మారిపోయిందేమోనని అనుమానం వచ్చింది. అయినా ధైర్యంగా లోపలికి ప్రవేశించి రమా! గట్టిగా పిలిచింది. తను ఆశించినట్లుగా రమా రాలేదు. ఎవరో ఒక ఆవిడ వచ్చింది. నిరుత్సాహం కలిగింది. మళ్ళీ అంతలోనే తేరుకొని ఏమండీ! ఈ ఇంట్లో మీనాక్షమ్మగారు ఉన్నారా అని అడిగింది నాగమణి. ఆవిడ ముసిముసి నవ్వులు నవ్వుతూ అమ్మాయి నువ్వు ఎవరి పేరయితే అడుగుతున్నవో ఆవిడను నేనేనమ్మ! నమ్మలేకపోయింది. అంతలోనే తేరుకునేసరికి సిగ్గువేసింది.

ఎవరు కావాలమ్మా! అని మళ్ళీ అడిగింది మీనాక్షమ్మ. రమ కావాలి అన్నది. ఎవరమ్మనువ్వు? తిరిగి ప్రశ్నించింది. రమా స్నేహితురాలను నాగమణి.

నాగూ! ఒక్కసారి పెనవేసుకు పోయింది. కన్నతల్లి తనకూతురిని చూసి ఎంతగా మురిసిపోతుందో అంతకు వెయ్యిరెట్లు మురిసిపోయింది. అప్పటికి కానీ రమా వాళ్ళ అమ్మ అన్న సంగతి గుర్తుపట్టలేక పోయింది నాగమణి.

నాగూ! బాగున్నావా ఎన్నాళ్ళయిందో నిన్ను చూసి రావచ్చి కూర్చో ఇప్పుడే రమా వస్తుంది. ఆప్యాయంగా ఆదరించి లోపలికి తీసుకు వెళ్ళింది.

తన్ని రమతోపాటూ కన్న కూతురిలాగ చూసుకుంది. కన్నప్రేమ తెలీయకపోయినా పెంచిన ప్రేమకు పాత్రురాలను. అదే ఆమెను ఇప్పటికి నన్ను మరవలేక పోయింది. ఎదురుగుండా అయిదేళ్ళ పాప ఆడుకుంటున్నది. అచ్చుపోలికలన్ని రమవే రమ కూతురు అయివుంటుందని వూహించుకున్నాను. తనకు పెళ్ళయివుంటే ఈ పాటికి తనూ తల్లి కావలసిందే కదా! అని అనుకొంటూ త్వరలో ఆ ముచ్చట కూడా తీరుతుందని అంతరాత్మ ఘోషించటంతో సిగ్గు ముంచుకు వచ్చింది. మనస్సులో దాగిన అనుమానాన్ని బయట పెట్టాలన్న వుద్దేశంతో.

అమ్మా! రమ కూతురా అంటూ బుగ్గమీద చిటిక వేసింది నాగమణి.

అవునమ్మా! ఇప్పుడు దానికి ఐదోఏడు.

పాపదగ్గరగా వెళ్ళి నీపేరంటమ్మా అని అడిగింది.

నా పేరు విజయ, ముద్దుగా చెప్పింది. మీ అమ్మపేరు అన్నది 'రమా' వచ్చీ రాని మాటలతో ఆ పాపను చూస్తుంటే ఎంతో ముచ్చటేసింది. చాల సేపటివరకూ రమకోసం ఎదురు చూసింది. రమ జాడ ఇంకా లేదు. తను ఆ వూరువచ్చి కూడా గోపిని చూడకుండా ఎలా వుండను. తను ఎంత నిగ్రహించుకుంటున్నా సరే మనస్సు నిలవ నివ్వటంలేదు.

అమ్మా! గోపీదగ్గరకు వెళ్ళి రేపు వస్తాను ఎల్లి రమను కలుసుకుంటాను, రమవస్తే నేను వచ్చానని చెప్పు అంటూ సూటుకేసు పట్టుకొని మెట్లుదిగింది.

ఎన్నోరూపాలను మనోఫలకంమీద చిత్రించుకుంటూ తనకోశం గోపీ ఎదురు చూస్తుంటాడని, చేతులు జాపి తన్ని పిలుస్తాడని కలలుగంటూ ఏవో వూహించుకుంటూ వచ్చింది నాగమణి.

గోపీ ఇల్లు కూడా మారిపోయింది. ఇల్లు మారిందే కానీ మనిషి మారివుండడు, ఎప్పుడూ తనకోసం తనలాగే నిరీక్షిస్తువుంటాడు, అనుకొంటూ మెట్లు గబ గబ ఎక్కి గోపీ...గోపీ!...గట్టిగా పిలిచింది.

నాగమణి వూహించిన విధంగా గోపీ రాలేదు. ఎంతో సేపయింది. సమాధానంకోసం ఎదురుచూసింది. ఎవరిజాడ తెలీలేదు. రెండోద్వారంగుండా గోపీ ఒకామెను వెంటబెట్టుకొని నవ్వుకుంటూ సరదాగా చేతులు వూపుకుంటూ

ఎన్నడూ తెలీయని వాళ్ళను చూసినట్లు ఒక్క భయంకరమైన చూపును విసిరి శరవేగంగా వెళ్ళిపోయేడు, ఒక్క నిమిషం వుంటే ఏదో మాటలు వస్తాయని భయంచేత వెళ్ళిపోయేడు. కనీసం ఒక్కసారయినా స్నేహపూర్వకంగా నయినా పలుకరిస్తే ఇంతబాధ పడేదాన్ని కాదు. తను ఎవరో కూడా తెలియనట్లు వెనక్కి తిరిగి చూసి కూడా వెళ్ళిపోయేడు.

నాగమణి ఆలా నిర్ఘాంతపోయింది. తనుకన్న కలలు ఫలిస్తాయని ఇన్నాళ్లు ఎదురు చూసింది. గోపీ కోసమే తను జీవించింది, అనాడు చేసిన వాగ్దానం పూర్తిగా మరచిపోయేడు. గోపీ రాసిచ్చిన కాగితం దానిమీద ముత్యాల్లాంటి అక్షరాలు, దేవుడి ముందర చేసిన వాగ్దానం ఒక్కొక్కటే మళ్లీ మళ్ళీ వినిపించేయి. ఆ వాగ్దానమే తన దగ్గర మిగిలిపోయింది, కానీ గోపీ తనవాడు కాలేకపోయాడు. ఆ సమయంలో మరేమీ కనిపించలేదు. నిరుత్సాహంతో సూటుకేసు పట్టుకొని బయలుదేరింది తన ఆప్తమిత్రురాలయిన రమను చూడలేదన్న సందేహమయినా కలగలేదు, ఆమెకు బదులు ఆమెరూపంలో వున్న, పాపచూసేనన్న సంతోషం కలిగింది. ఒక్క నిమిషమయినా ఆ వూళ్ళో వుండలేకపోయింది. తనకు ఆ రోజుతో, ఆ వూరితో సంబంధం పూర్తిగా తెగిపోయింది. జీవంవున్నా లేనిదానిలా నిర్జీవ ప్రతిమలా రోడ్డుమీద నడుస్తు వచ్చింది, స్టేషన్ చేరుకుంది. మనస్సులో రేగుతున్న తుపాను నిజంగా తుపానులా ఎక్కడినుంచో పెద్దగాలి లేచింది. ఆ గాలితో తన చేతిలోవున్న కాగితం కూడా చింపటానికి ఆరవాత లేనట్లు గాలిలో తేలి ఎగిరిపోయి బండి చక్రాలక్రింద పడి నలిగిపోయింది. అదే విధంగా తన జీవితం కూడా ఎప్పటికయినా నలిగిపోవలసిందే కదా! కన్నతల్లి ఒడిలోనే తలదాచుకో వచ్చనని ఎంతో ఆతృతతో పరుగెత్తుకుంటూ వచ్చింది. కను చూపు మేరలో వుండగానే నల్లటి పొగ చిమ్ముకుంటూ తను గమ్యస్థానం చేరుకునేసరికి నావు కూడా నువ్వు పనికిరావు అంటూ అరుస్తున్నట్లు అతివేగంగా వెళ్లిపోయింది మెయిలు.



విజయలక్ష్మి మూవీస్ వారి "అమ్మ మాట"లో శోభన్ బాబు, వాణిశ్రీ